విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, జులై 2024

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఏపీకి దక్కింది శూన్యం

- ప్రత్యేక హోదా గాలికి వదిలేశారు..
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతా రామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్ర రాష్ట్రానికి దక్కింది శూన్యం లాగా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి 15000 కోట్ల రూపాయలు అప్పుగా కాకుండా నేరుగా గ్రాంట్ ప్రకటించాలని కోరారు. అప్పుగా ఇవ్వడం వల్ల రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్తుందని గుర్తుంచుకోవాలన్నారు.. విభజన చట్టం ప్రకారం 2014 నుంచి వెనుకబడిన ప్రాంతాలకు 2000 కోట్ల రూపాయలు విడుదల చేయాలన్నారు. ప్రత్యేక హోదా విషయాన్ని గాలికి వదిలేసారు అన్నారు. అంతేకాకుండా రైల్వే జోన్, కడప ఉక్కు, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు 4000 కోట్లు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. 970 కిలోమీటర్ల సముద్రతీరా ప్రాంతాన్ని టూరిజం డెవలప్మెంట్ గా చేయాలన్నారు. తిరుపతి అభివృద్ధి విషయాన్ని దాటివేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి పార్లమెంట్లో మన రాష్ట్ర ఎంపీలు బడ్జెట్ న్యాయం కొరకు గళం విప్పాలన్నారు.

ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- వసతి గృహాలకు నూతన భవనాలు నిర్మించాలి
- ఏఐఎస్ఎఫ్ నేతల డిమాండ్

విశాలాంధ్ర- జేఎన్టీయూఏ: ప్రభుత్వ బీసీ ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, రాష్ట్ర సమితి సభ్యురాలు సాయి స్వరూప పేర్కొన్నారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు హాస్టళ్ల సందర్శనలో భాగంగా అనంతపురం నగరంలో నాలుగవ రోజు గిల్డ్ సర్వీస్ స్కూల్లో ఉన్న బిసి, ఎస్సీ హాస్టల్‌లను ఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సందర్శన చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న మెస్ బిల్లులు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్లో పాతబడిన బాంగ్లాలో నిర్వహిస్తున్నారు. వాటికి నూతన భవనాలు ఏర్పాటు చేయాలని కోరారు. గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి మెనూ ఏమో విపరీతంగా పెంచారు కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచలేదని తక్షణమే మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో హాస్టల్ మరమ్మతుల కోసం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు హాస్టల్లో కనీసం లైట్లు పోయిన ఫ్యాన్లు లేకపోయినా బాత్రూంలో టాయిలెట్స్ క్లీన్ చేయడానికి అయినా వార్డెన్లు తమ సొంత డబ్బులతో ఖర్చు చేస్తున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలో జనవరి నుంచి మెస్ బిల్లులు హాస్టళ్లకు అందలేదన్నారు కాస్మోటిక్ చార్జీలు నవంబర్ నెల నుంచి ఇప్పటిదాకా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అందలేదని పేర్కొన్నారు హాస్టల్ విద్యార్థులకు ట్యూటర్లుగా ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒక సంవత్సరం నుంచి వారికి ఇస్తున్నటువంటి జీతాలు చెల్లించలేదని తక్షణమే ట్యూటర్లుగా ఉంటున్న హాస్టళ్లకు జీతాలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. జిల్లావ్యాప్తంగా ప్రతిరోజు ప్రతి నియోజకవర్గంలో హాస్టల్ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని ఆగస్టు 6వ తేదీన కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా మహా ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నామని ఆ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ ,నాయకులు రాధా జ్యోతి ,పవన్ తారక్ పాల్గొన్నారు.

రాక్రీట్ సంస్థ అక్రమాలపై విచారణ జరిపించండి

- ఇళ్ల నిర్మాణాల్లో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు..
- సీఎంకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఫిర్యాదు

విశాలాంధ్ర-రాప్తాడు: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఇళ్ల నిర్మాణాలపై రాక్రీట్ సంస్థ పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని.. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ఉన్న సీఎం చంద్రబాబును కలిసి అన్ని అంశాలను వివరించి ఫిర్యాదు చేశారు. అనంతరం గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథిని కలిసి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రాక్రీట్ సంస్థ పేరుతో అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కాంట్రాక్టు తీసుకున్నారని.. అయితే ఇళ్ల నిర్మాణాలు చేయకుండా రూ.200 కోట్ల మేర డబ్బులు కాజేసి.. ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదన్నారు. రాష్ట్రంలో మొత్తం 3.15 లక్షల జగనన్న ఇళ్లలో 63 వేలు రాక్రీట్ సంస్థకే కేటాయించగా.. అనంతపురం, శ్రీసత్యసాయి, వైయస్ఆర్, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని గృహ నిర్మాణ పనులు అప్పగించారన్నారు. రూ.10 లక్షలకు మించిన పనులకు టెండరు విధానాన్ని పాటించాలని నిబంధనలు చెబుతున్నా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రూ.1,100 కోట్ల విలువైన పేదల ఇళ్ల నిర్మాణాన్ని వైసీపీ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బంధువు, అనుచరవర్గం డైరెక్టర్లుగా ఉన్న గుత్తేదారు సంస్థ రాక్రీట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ అండ్ లాజిస్టిక్ ప్రైవేటు లిమిటెడ్ వారికి నిబంధనలను కాదని కట్టబెట్టారన్నారు. పనులు తీసుకున్నాక.. అవి కూడా సక్రమంగా చేయలేదని... ఇసుక, సిమెంట్, ఐరన్ పేరుతో పెద్ద ఎత్తున నిధుల దోపిడీ జరిగిందన్నారు. కొన్ని చోట్ల ఇళ్లు నిర్మించకుండా బిల్లులు కాజేశారని.. అలాగే ఒకే పేరుతో పదుల సంఖ్యలు ఇళ్లు తీసుకున్నారన్నారు. అవినీతిపై ఫిర్యాదు చేయగా విచారణ జరిపిన తర్వాత నివేదికను తొక్కి పెట్టారాని వీటన్నింటిపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కచ్చితంగా విచారణకు ఆదేశిస్తామని సీఎం తెలిపారు. అలాగే హౌసింగ్ శాఖ మంత్రి పార్థసారథి దీనిపై తీవ్రంగా స్పందించారు. అక్కడే సమావేశంలో ఉన్న హౌసింగ్ సెక్రటరీతో మాట్లాడి అన్ని వివరాలు సమగ్రంగా అందించాలని సూచించారు. రామగిరి మండలంలోని అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ (పేరూరు)కు నీరందించే పనులు మళ్లీ ప్రారంభించాలని సీఎం చంద్రబాబుకు పరిటాల సునీత వినతి పత్రం అందజేశారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

ఘనంగా గంగమ్మ జాతర ..

విశాలాంధ్ర - బుక్కరాయసముద్రం : బుక్కరాయసముద్రం లో ఐలమ్మ కాలనీలో ఆషాడ మాసంలో గంగమ్మ జాతర ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఆంధ్రప్రదేశ్ రజక వృత్తదారుల సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య గంగమ్మ దేవతకు బోనాలు సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. జిల్లాలో వర్షాలు సకాలంలో కురిసి పాడి పంటలు, ఆయురారోగ్యాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నాను అన్నారు. రజక వృత్తిదారుల జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ, నాగప్ప, నాగరాజు, వీరాంజి, ఈశ్వరమ్మ, శోభ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

జేఎన్టీయూ ఇంచార్జి వీసీ, రిజిస్ట్రార్‌కు ఏపీయూడబ్ల్యూజే అభినందనలు

విశాలాంధ-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఇన్‌చార్జి వీసీ ఆచార్య సుదర్శన్ రావు,రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయను మంగళవారం పరిపాలన భవనంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ , ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జగదీష్, ఆచారి, జిల్లా కమిటీ సభ్యులు మల్లికార్జున శర్మ, యూనివర్సిటీ మిత్రులు శ్రీనివాసులు, ఆనంద్ పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. అనంత జెఎన్టియును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు వీసీ, రిజిస్ట్రార్ కృషి చేస్తారని ఆశిస్తూ ఉన్నాను అన్నారు. విశ్వవిద్యాలయం ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దిన ఘనత జెఎన్టీయూకు దక్కుతుందన్నారు.

బడ్జెట్లో ఏపీకి నిధులు హర్షనీయం

విశాలాంధ్ర-రాప్తాడు: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో ఏపీకి నిధులు ఇవ్వడం ఎన్డీఏ కూటమి విజయమని ఆత్మకూరు టిడిపి కన్వీనర్ బోయ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన ఆత్మకూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రకటించిన ఆర్థిక బడ్జెట్ కూటమి విజయం ఒక ఎత్తైతే, దీని వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. ఏపీకి ప్రకటించిన రూ.15000 కోట్లు కేటాయిం చడం హర్షనీయమన్నారు. రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం ఇంతవరకు ఏపీకి ఈ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వడం ఇదే ప్రథమమన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యూహాత్మకంగా ఎన్డీఏలో చేరడం, చంద్రబాబు కేంద్రంలో కీలక పాత్ర పోషించడంతోనే సాధ్యమైందన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని అంబేద్కర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మం గళవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్. సుమన్, డాక్టర్. యస్విని ఆధ్వ ర్యంలో ఆరోగ్య ఏఎన్ఎం, ఎంఎల్హెచ్పిలకు సెక్టర్ మీటింగ్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో మార్పులు వచ్చినప్పుడు సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి విష జ్వరాలు వస్తూ ఉంటాయని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, గృహాల వద్ద ఉన్న నీటి ట్యాంక్లను శుభ్రపరచుకొని బ్లీచింగ్ పౌడర్ క్లోరినేషన్ చేసి శుభ్రంగా ఉన్న నీటిని వాడటం వల్ల రోగాలు దరిచేరవన్నారు. లేప్రసీ సర్వేలో ఎవరైతే స్పర్శ లేని మచ్చలు, కాళ్ళు, చేతులు తిమ్మిర్లు ఉన్నచో, చర్మంపై పొడలు గల అనుమానితుల కేసులు ఉన్నచో గుర్తించి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి రెఫరల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ బాల నరసింహులు పిహెచ్ఎన్ నాగరత్నాలు హెల్త్ సూపర్వైజర్లు కృష్ణ మోహన్, శాంతమ్మ టీబి సూపర్వైజర్ సునీల్ పాల్గొన్నారు.

ఏపీ సరిహద్దుకు చేరిన తుంగభద్ర జలాలు

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తుంగభద్ర జలాశయం నుంచి హెచ్చెల్సీకి శుక్రవారం విడుదల చేసిన నీరు. మంగళవారం రాత్రికి సరిహద్దుకు చేరింది. కర్ణాటక దాటుకుని బొమ్మనహాళ్ సరిహద్దులోని 105 కి.మీ. వద్దకు మంగళవారం సాయంత్రం తుంగభద్ర జలాలు చేరుకున్నాయి. తుంగభద్ర జలాలను స్వాగతిస్తూ రైతులు పూజలు హర్షం వ్యక్తం చేశారు. సరిహద్దులో 500 క్యూసెక్కులకు పైగా నీటి ప్రవాహం ఉందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయానికి 92636 క్యూసెక్కుల వరద వస్తోంది. డ్యాంలో 92.01 టీఎంసీ నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు అన్నారు.

ఎస్కేయూ ఇంచార్జికి ఏఐఎస్ఎఫ్ అభినందనలు

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇన్చార్జి రమేష్ బాబుకు ఏఐఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఎస్కేయూలో సుదీర్ఘ కాలంగా ఉంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

సీఎం చంద్రబాబు కృషితోనే
ఆంధ్రప్రదేశ్‌కు ఉజ్వల భవిష్యత్తు

- -కేంద్ర బడ్జెట్ ఇందుకు సంకేతం
- - రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: సీఎం చంద్రబాబు కృషితోనే రాష్ట్రానికి భవిష్యత్తులో మంచి రోజులు రానున్నాయని.. ఇందుకు కేంద్ర బడ్జెట్లో కేటాయింపులే ఇందుకు తార్కాణమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఏపీకి కేంద్రం ప్రత్యేక సాయం ప్రకటించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. గత పాలకులు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని.. ఇప్పుడు చంద్రబాబు సీఎం అయ్యాక అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు ఇస్తామని చెప్పడం హర్షనీయమన్నారు. పోలవరం ప్రాజెక్టుకు 200 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో పూర్తి ఖర్చు కేంద్రం భరిస్తుందని చెప్పారని.. ఇది పూర్తైతే రాయలసీమకు కూడా నీటి కష్టాలు తీరే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా రూ. వేల కోట్ల పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వస్తాయన్నారు. విభజన చట్టంలో పొందుపర్చినట్లుగా వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పడం, రాయలసీమ, ప్రకాశం జిల్లా, ఉత్తరాంధ్రకు నిధులు కేటాయించడం వలన ఈ ప్రాంతాల్లో ఉన్న కష్టాలు కొంతైనా తీరుతాయన్నారు. ప్రస్తుతం అనంతపురం జిల్లాకు ఈ నిధులు ఎంతో అవసరమ వుతాయన్నారు. నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు కేటాయిస్తే.. ఇక రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఒక మంచి నాయకుడు సీఎం అయితే రాష్ట్రానికి ఇలా మంచి జరుగుతుందన్నారు.

టీడీపీ పాలనలో యాదవులకు ప్రాధాన్యత

విశాలాంధ్ర-బొమ్మనహాల్: తెలుగుదేశం పార్టీ లో యాదవులకు ప్రాధాన్యత లభించిందని రాయదుర్గం మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్, యాదవ సంఘం అధ్యక్షులు బంగి ఉమాశంకర్ అన్నారు. మంగళవారం మండలంలో ఉద్దేహాల్ గ్రామంలో యాదవ సంఘం మండల కమిటీ ఎంపిక జరిగింది. ఏర్పాటు చేసిన సమావేశం బంగి ఉమాశంకర్ మాట్లాడుతూ యాదవులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని తెలుగుదేశం ప్రభుత్వంతో యాదవ సంఘం సహాయం పడుతుందన్నారు. కలసికట్టుగా ఒక్కటై ఒక్క ప్రభంజనం సృష్టించాలి మన ఎదుగుదల చూసి ఓర్వలేని వారు కుమ్ములాటలు పెట్టే ప్రత్యర్ధి మతిభ్రమించే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, నాగరాజు, ఆవుల మనోహర్, సొసైటీ నాగరాజు, ధనంజయ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎంపిక.... బొమ్మనహాల్ మండలం యాదవ సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సొసైటీ నాగరాజు తెలిపారు. అధ్యక్షులుగా హరేసముద్రం రామకృష్ణ యాదవ్, ఉపాధ్యక్షులుగా ప్రకాష్, మల్లికార్జున, కార్యదర్శులుగా రమేష్, భీమప్ప, సహాయ కార్యదర్శులుగా వన్నూరు స్వామి, హనుమంతరాయుడు, కోశాధికారిగా చంద్ర, ఉప కోశాధికారిగా ఉలెప్ప, ఎరస్వామి, ప్రచార కార్యదర్శులుగా శ్రీధర్, సిద్దా, నరసింహ, కమిటీ సభ్యులుగా గురుమూర్తి, బొమ్మనహాల్ ప్రకాష్, నాగేంద్ర, ఆంజనేయ, విరేష్, రుద్రప్ప, నాగప్పలను ఏకగ్రీవంగా ఎన్నిక జరిగినట్టు తెలిపారు.

మధ్యాహ్న భోజన పథకం కార్మికుల తొలగింపు ఆపాలి

విశాలాంధ్ర-బొమ్మనహాల్: మండలంలో42 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి సుమారు 20 స్కూల్స్ నందు మధ్యాహ్నం భోజన కార్మికులు అకారణంగా తొలగించారు. ఇందులో పనిచేస్తున్న వారందరూ ఎక్కువమంది ఒంటరి మహిళలు పేద కుటుంబాల వాళ్ళు ఉన్నారు 2003 లో ఈ పథకం ప్రారంభించినప్పటి నుండి పనిచేస్తున్న వాళ్లను ఎలాంటి కారణాలు లేకపోయినా ఎందుకు తొలగిస్తున్నాము కూడా చెప్పకుండా నిర్దాక్షణంగా బయటికి పంపించారు. అధికారులు వాళ్ల ప్రభుత్వం వచ్చింది వాళ్ళు చెప్పిన వాళ్ళు పనిచేయడానికి వస్తారు మీరు బయటికి వెళ్ళండి అని పంపించేశారు. ఎండిఎం జీవోల ప్రకారం కలెక్టర్ అనుమతి లేకుండా ఎవరిని తొలగించకూడదుప్రభుత్వం ఇచ్చిన జీవోలు అన్నిటిని తుంగలో తొక్కేశారు. ఇప్పటికయినా కార్మికుల తొలగింపు లు ఆపాలని ఎండియం యూనియన్ జిల్లా కార్యదర్శి యమ్.నాగమణి మంగళవారం ఓ.ప్రకటనలో తెలిపారు.

స్మశాన వాటిక స్థలాన్ని కాపాడండి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేశారని, ఆ స్థలాన్ని కాపాడి హిందువులకు న్యాయం చేయాలని బీజేపీ నాయకులు మంగళవారం ఆర్డీవో రాణి సుస్మితకు వినతిపత్రం అందజేశారు. మండల పరిధిలోని కుర్లపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 8లో 4.66 గతంలో ఈ స్థలాన్ని ప్రభుత్వం స్మశాన వాటికకు కేటాయించిందని ఆ స్థలాన్ని కూడా వదలకుండా కబ్జా చేశారని ఆ స్థలాన్ని స్మశాన వాటికకు చెందే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ముప్పూరి దేవరాజ్, రామకృష్ణ హనుమంతప్ప, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా భీమ లింగేశ్వరుడి రథోత్సవం

- అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ : నియోజకవర్గంలోని విడపన కల్లు మండలం గడేకల్లులో భక్తుల కోరిన కోరికలు తీర్చే దైవంగా నిలిచిన శ్రీ వేములవాడ భీమలింగేశ్వర స్వామివారి రథోత్సవం మంగళవారం సాయంత్రం వైభవంగా కన్నుల పండువగా జరిగింది. రథోత్సవం సందర్భంగా తెల్లవారు జాము నుండే స్వామి వారి జీవసమాధికి, మూలవిరాట్ కు ప్రత్యేక పూజలు,అభిషేకాలు, మహా మంగళహారతి తదితర పూజలు జరిపారు.స్వామి వారికి భక్తులు టెంకాయలు,మద్యం నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథానికి ప్రత్యేక పుష్పలంకరణ చేసారు.బలిహరణ తదితర పూజల అనంతరం ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో తీసుకొచ్చి రథంపై కొలువుదీర్చారు.అనంతరం అశేష జనవాహిణి మధ్య భీమలింగేశ్వరస్వామి వారి రథోత్సవం కమణీయంగా జరిగింది.వేలాదిమంది భక్తులు చేసిన భీమలింగేశ్వర నామస్మరణతో గడేకల్లు పులకించింది. పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు జరిపారు.ఆంధ్ర రాష్ట్రం నుండే కాక కర్ణాటక రాష్ట్రం నుండి పెద్దఎత్తున భక్తులు హాజరైయ్యారు.

సాఫ్ట్‌బాల్ జిల్లా బాల బాలికల జట్ల ఎంపిక

విశాలాంధ్ర-రాప్తాడు: అనంతపురం ఆర్డిటి క్రీడా మైదానంలో మంగళవారం జిల్లా సాఫ్ట్ బాల్ జూనియర్ సీనియర్ బాలబాలికల జట్లను ఎంపిక చేశారు ఎంపిక పోటీలకు జిల్లా నుంచి దాదాపు 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సాఫ్ట్బాల్ సంఘం ఏపీ సీఈఓ సి.వెంకటేసులు మాట్లాడుతూ సీనియర్ సాఫ్ట్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు ఆగస్టు 10, 11, 12 గుంటూరు జిల్లా వినుకొండలో, జూనియర్ రాష్ట్ర స్థాయి సాఫ్ట్బాల్ పోటీలు ఆగస్టు 17, 18, 19 తేదీలలో శ్రీకాకుళంలో నిర్వహిస్తామన్నారు. ఎంపికైన క్రీడాకారులకు ఆగస్టు 1వ తేదీ నుండి సన్నాహక శిక్షణ శిబిరం ఉంటుందని ప్రతి క్రీడాకారుడు సద్వినియోగం చేసుకొని రాష్ట్రస్థాయి పోటీలలో మన అనంతపురం జిల్లా జట్టు గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగేంద్ర, పీడీలు రామకృష్ణ, బొగ్గు ప్రభాకర్, గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, సంజీవులు, చంద్ర, లతాదేవితోపాటు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎంపికైన జట్టు క్రీడాకారుల వివరాలు..

సీనియర్ బాలురు జట్టు.. అక్షయ్ సాగర్, మహేష్, వరుణ్ కుమార్, పృథ్వీరాజ్, శివకుమార్, సింహాద్రి, లక్ష్మీనారాయణ, వినోద్, లక్ష్మీకళ్యాణ్, తరుణ్ సాయి, సుశాంత్, అరవింద్, ధనుష్, అబ్దుల్ ఖాదర్, షాకీర్, నవీన్ కుమార్. సీనియర్ బాలికల జట్టు...లావణ్య, లక్ష్మి, స్రవంతి, ధరణి, ఖ్యాతి, గౌరీ, మౌనిక, శిరీష, అమీదా, బసంతి, ఫాతిమా, నాగప్రసన్న, సుకన్య, నిహారిక, ప్రశాంతి, జ్యోతి. జూనియర్ బాలుర జట్టు....అరవింద్ రెడ్డి, చరణ్ తేజ్, గణేష్, వసంత్ కుమార్, సాయి వెంకట్, అజయ్, చరణ్, జగదీష్, హేమచంద్ర, సురేష్, నాని, శశిధర్ కుమార్, మున్నా, సతీష్, మోక్షిత్ వర్మ, భానుశంకర్.జూనియర్ బాలికల జట్టు...చంద్ర, సరోజ, ఆశ, లక్ష్మి, శ్రావణి, శృతి, పల్లవి, హాసిని, మీనా, ఉష, పల్లవి, సుజన్, రోహిణి, సుప్రియ, జాహ్నవి, చంద్ర, నిఖిల.

రాయదుర్గంలో పరిసరాల పరిశుభ్రత

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్: పట్టణంలో పలు ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ మంగళవారం పరిసరాలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల దృష్టిలో ఉంచుకొని చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేయుటకు ఎమ్మెల్యే కాల శ్రీనివాసులు , మునిసిపల్ కమిషనర్ సహకారంతో జెసిబి తో 17 వ వార్డు నందు దుగ్గిలమ్మ గుడి పరిసరాలు, రోడ్డుకు చుట్టుపక్కల ముళ్ళ చెట్లు తొలగించామన్నారు. డ్రైనేజీ నందు కూడికలు తీయడం, నీటి నిలువ ప్రాంతాన్ని మట్టితో ముయ్యటం తదితర కార్యక్రమాలు చేశామన్నారు. 17వ వార్డు ఇన్చార్జ్ కొలిమి కర్రన్న, తెలుగు యువత తిప్పేస్వామి, ప్రభుత్వ కార్యదర్శి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 24, జులై 2024

రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది..

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం 15000 కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఏపీ ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసం స్పెషల్ సపోర్టు కింద కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు చేసిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాంకు వారు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ ఐదు సంవత్సరాలలో ఎన్డీఏ ప్రభుత్వం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

విద్యార్థులకు బడ్జెట్ పట్ల అవగాహన

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని స్థానిక కె.హెచ్. (ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-2025 సంవత్సరానికి కేంద్ర బడ్జెట్ సంబంధిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి బడ్జెట్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఆర్థిక శాస్త్ర ఉపన్యాసకులు డా.యస్. చిట్టెమ్మ ఆధ్వర్యంలో జరిగింది అని, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణచట్టం - 2014లోని అంశల మెరకు అమరావతి రాజధాని నిర్మాణానికీ 15 వేల కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి పూర్తి ఆర్థిక సహకారం అందిస్తామని, పారిశ్రామిక వాడలుగా విశాలపట్నం- చెన్నై, 'ఓర్వకల్లు- హైదరాబాద్, హైదరాబాద్-బెంగళూరుగా ప్రకటించడం హర్షనీయ మన్నారు. నీళ్ళు, విద్యుక్తక్తి, రోడ్డు, రైల్వే జోన్ల తదితర రంగాల సర్వతోముఖాభి వృద్ధికి అవసరాన్ని బట్టి అదనపు నిధులనుకూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉన్నట్లుగా ప్రకటించారన్నారు. కార్యక్రమంలో డా.త్రివేణి, డా.ఎన్.షమీ వుల్లా, డా.బి.గోపాల్ నాయక్,ఎ.కిరణ్‌కుమార్, యం భూవనేశ్వరి, మీనా, పుష్పవతి పాల్గొన్నారు.

బుందేల్ ఖండ్ తరహాలో ప్యాకేజీ ఇస్తేనే అభివృద్ధి

బడ్జెట్లో నిరుద్యోగులకు అన్యాయం: సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-పుట్టపర్తి: కేంద్ర ప్రభుత్వం ఈ బడ్జెట్లో కూడా రాయలసీమ జిల్లాలకు అన్యాయం జరిగిందని, బుందేలండ్ తరహాలో ప్యాకేజీ ఉంటే అభివృద్ధి జరిగేదని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర బడ్జెట్ గురించి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశవ్యాప్తంగా రాబోయే ఐదేళ్లలో రూ.4 కోట్ల మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఈ ఏడాదికి 80 లక్షల మందికి మాత్రమే ఇస్తున్నట్లు అర్థమవుతుం దన్నారు. 2014 ఎన్నికల సందర్భంలో కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఏటా 2 కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని బిజెపి హామీ ఇచ్చిందని, దేశంలో ఎక్కడా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం వల్ల రికార్డు స్థాయిలో నిరుద్యోగం పెరిగిందన్నారు. నిరుద్యోగ నిర్మూలనకు కేంద్రం ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పెట్రోల్ ఉత్పత్తులు, నిత్యవసర వస్తువులు, తదితరాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయన్నారు. అధిక ధరలు తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మూడు రాజధానుల జపం చేయడం వల్ల ఏ రాజధాని అభివృద్ధి కాకుండా పోయిందన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అమరా వతిని రాజధానిగా గుర్తించడం వల్ల కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు ఉపయోగపడతాయని భావిస్తున్నా మన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణం విషయంలో నిర్వాసితుల సమస్యలు పరిష్కరించకుండా, పునరావాస ప్యాకేజీ ఇవ్వకుండా ప్రాజెక్టు పూర్తి చేస్తామనడం వల్ల ప్రయోజనం లేదన్నారు. పోలవరం నిర్వాసితులకు ఇవ్వవలసిన దాదాపు రూ.33 వేల కోట్ల ప్యాకేజీకి తగు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చెన్నై కారిడార్, హైదరాబాద్ బెంగళూరు క్యారిడేర్ల విషయంలో ఆయా ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ హబ్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తే కొంతమేరకు ఉపాధి లభించే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కొరకు జెడి(యు) నేత నితీష్ కుమార్‌తో కలిసి కేంద్రం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, సాధించుకునేందుకు సన్నద్ధం కావాలని కోరారు.

రాజధానికి నిధులు కేటాయింపు సంతోషకరం

విశాలాంధ్ర- ముదిగుబ్బ : రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర బడ్జెట్లో 15 వేల కోట్లు నిధులు కేటాయించడం ఎంతో హర్షించదగ్గ విషయమని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చల్ల శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఏపీ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించడంపై సిపిఐ నాయకులు స్పందిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు ,ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీనివాసులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ నిధుల కొరతతో సకాలంలో నిర్మాణానికి నోచుకోక రాజధాని అభివృద్ధి కుంటుపడుతున్న తరుణంలో ఇప్పటికైనా ఎన్డీఏ ప్రభుత్వం దీర్ఘకాలం తర్వాత అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు నిధులు కేటాయించడంతో పాటు అదనపు నిధులను కూడా మంజూరు చేస్తారని ప్రకటించడం ఎంతో హర్షించదగ్గ విషయం.. అదేవిధంగా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూడా నిధులు కేటాయిస్తామని ప్రకటిం చడం కూడా సంతోషకర మన్నారు. నిత్యావసర వస్తువులు ధరలను ప్రభుత్వం పూర్తిగా అదుపులో ఉంచి ఆయా వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఊరట కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఫలించిన చంద్రబాబు ఢిల్లీ పర్యటన

టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజనప్ప

విశాలాంధ్ర-హిందూపురం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొల్ల కుంట అంజనప్ప అన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ పలు హామీలు ఇవ్వడంపై అంజనప్ప హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలి కేసుల నుండి బయట పడేందుకు, కేంద్రం వద్ద రాష్ట్ర అభివృద్ధి ప్రస్తావని తీసుకురాలేదని అన్నారు. చంద్రబాబు విజనరీతో రాష్ట్రం ఈ ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి, కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి 15 వేల కోట్ల రూపాయలు ఆర్థిక సాయం, రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ, పారిశ్రామికాభివృద్ధికి హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి, విశాఖ - చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు, నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు, విభజన చట్టంలో ఉన్న హామీల అమలు, పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక ప్రాజెక్ట్ ను రాష్ట్రానికి మన ముఖ్యమంత్రి ప్రత్యేక ప్యాకేజీ తో ఫలించాయన్నారు.

దివ్యాంగులు రైల్వే రాయితీ పాసులు సద్వినియోగం చేసుకోండి : ఆర్డీఓ

విశాలాంధ్ర-కదిరి: నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు రైల్వేశాఖ అందించే రాయితీ పాసులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ తెలిపారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల మేరకు రోజు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దివ్యాంగులకు రైలు ప్రయాణంలో ఛార్జీలలో 70% రాయితీ కల్పిస్తూ సుమారు 191 మంది దివ్యాంగులకు రైల్వే శాఖ అధికారులు పాసులు మంజూరు చేయగా వాటిని పంపిణీ చేశారు. లబ్దిదారులు నేరుగా తమ కార్యాలయంకు వచ్చి పాసులు తీసుకోవాల్సిందిగా కోరారు.

శాకాంబరి అలంకరణలో వాసవి మాత

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కే పిటి వీధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆషాడమాసం మూడవ మంగళవారం సందర్భంగా శ్రీ వాసవి మహిళా మండలి ఆధ్వర్యంలో వాసవి మాత శాకాంబరి అలంకరణలో భక్తులకు దర్శన ఇవ్వడం జరిగిందని వాసవి మహిళా మండలి అధ్యక్షులు పొలమడ రూపా రాగిణి, కార్యదర్శి కాకుమాని కళ్యాణి, కోశాధికారి నల్లపేట మంజు తెలిపారు. 1000 కేజీలతో 30 రకాల కాయగూరలను కొనుగోలు చేసి, వాసవి మహిళా మండలి కమిటీ వారిచే, అర్చకుడు సాయి చే చక్కగా అలంకరణ చేశారన్నారు. శాఖంబరి అలంకరణకు ఆర్యవైశ్య సంఘము నగర సంకీర్తన సంఘం, ఆర్యవైశ్య అనుబంధ సంస్థలు ఎంతగానో సహాయ సహకారాలు అందించిందని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలను తెలియజేశారు. వర్షాలు బాగా కురసి, రైతులకు అధిక దిగుబడితో పంటలు రావాలని, ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో మెలగాలని వాసవి మాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు కూడా నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కలవల మురళీధర్, నగర సంకీర్తన సంఘ అధ్యక్షులు గోపా చంద్ర, వాసవి సంఘం సభ్యులు కలవల శ్రీదేవి, శోభ, ప్రశాంతి పాల్గొన్నారు.

విద్యాసామగ్రి పంపిణీ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సుందరయ్య నగర్ లో గల శ్రీ గణేష్ పురపాలక ప్రాథమిక పాఠశాలలోని 400 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి ఆరు నోటు పుస్తకాలు పెన్నులు, పెన్సిళ్లు, క్రేయన్స్ పలకలను కీర్తిశేషులు మడకం చౌడయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మడకం చందు 50 వేల రూపాయల విలువైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారిని రాజేశ్వరి దేవి హాజరయ్యారు. మడకం చందు, భాను ప్రసాద్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా కీర్తిశేషులు మడకం చౌడయ్య పేరుతో ఇటువంటి కార్యక్రమాన్ని తాము చేయడం, ఆనవాయితీగా వస్తుందని, మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఎంఈఓ రాజేశ్వరి దేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షర్ఫుద్దీన్ మాట్లాడుతూ ఇలాంటి సేవా గుణాన్ని భవిష్యత్తులో విద్యార్థులు కూడా అలవర్చుకోవాలని, ఈ విద్యా సామాగ్రి కార్యక్రమం పంపిణీ చేయడం పట్ల దాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల రికార్డులను పరిశీలించిన న్యాక్ బృందం

విద్యార్థుల సాంస్కృతిక, సాంప్రదాయ నృత్యాల ప్రదర్శన

విశాలాంధ్ర-పెనుకొండ: ఉన్నత విద్యాసంస్థలలోని విద్యా ప్రమాణాలను మదింపు చేసి, కళాశాలకు గ్రేడింగ్ నిర్ణయించే న్యాక్ బృందం కళాశాలను పర్యటించి మంగళవారం అధ్యాపకులు తయారుచేసిన ఐదు సంవత్సరాల రికార్డులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. తదనంతరం,కళాశాల పూర్వ విద్యార్థులతో, పేరెంట్స్ తో ప్రస్తుతం చదువుతున్న కళాశాల విద్యార్థులతో సమావేశమై పలు అంశాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల చెక్కభజన,విద్యార్థినుల కోలాటం న్యాక్ సభ్యుల్ని మంత్రముగ్ధుల్ని చేసింది. నాక్ బృందం పరిశీలన రెండవ రోజు కూడా కొనసాగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జెవివిఎన్ కేశవరావ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ చైర్పపర్సన్ ప్రొఫెసర్ రాజేందర్ సింగ్ సంగ్వాన్, న్యాక్ మెంబర్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బ్రజా బల్లవ్ పాల్, న్యాక్ సభ్యులు డా. పాల్ న్యూమన్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు కేటాయించి ఇల్లు కట్టివ్వాలి

- బత్తలపల్లిలో సీపీఐ ఆధ్వర్యంలో కొనసాగిన ఆందోళన - సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర బ్యూరో, శ్రీ సత్యసాయి .. సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండల కేంద్రంలో గత 11 రోజుల నుంచి సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరుపేదలకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఉద్యమంలో మంగళవారం రోజున సిపిఐ నాయకులు కార్యకర్తలు నిరుపేదలు గుడారాలు వేసుకున్న స్థలంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ కాటమయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వేమయ్య యాదవ్ మాట్లాడుతూ నిడిమామిడి మఠం భూమి పేదలకు పట్టాలు పంపిణీ చేసేంతవరకు తమ పోరాటం ఆగదని, ఆ భూమి కోసం వైసీపీ నాయకులు అడ్డగోలుగా బరితెగిస్తూ ఎలాగైనా భూమిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారు కానీ అలాంటి సంఘటన జరగదని ఆ మఠం భూమిలో ఇప్పటికే సిపిఐ నాయకులు కార్యకర్తలు నిరుపేదలకు గుడిసెలు వేయించారని పేదలకు పట్టాలు పంపిణీ చేసేంతవరకు ఎక్కడికైనా ఎందాకైనా ఏ కోర్టుకైనా వెళ్లి ప్రజా హక్కులు సాధించు కుంటామని గుడిసెలు వేసిన వారు ఎవరు చోటామోటా బడా నాయకులకు భయపడకుండా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఈ భూమిని పేదలకు పంపిణీ చేసేది ఖాయమని ఎవరు అధైర్య పడకుండా ఉండాలని వేమయ్య యాదవ్ తెలిపారు గతంలో మాజీ ప్రజాప్రతినిధి తన అనుచరులకు వేరే జిల్లాలలో రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు అవకాశం ఉందని ఆ నాయకులు ఇతర జిల్లాల్లో తటపెటలాడుతున్నారని కానీ ఏ జిల్లాకు పోయినా ఏ రాష్ట్రానికి పోయినా రిజిస్ట్రేషన్లు జరగవని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆ భూమికి మాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారన్నారు. ఈ మఠం భూమికి ఎవరు ఎన్ని అడ్డంకులు తలపెట్టిన ఎంతమంది నాయకులు వచ్చిన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంచడం ఖాయమని తెలిపారు వినోద్ కుమార్ మాట్లాడుతూ పోరాటాలతో ఊపిరి పోసుకున్న పార్టీ సిపిఐ.. గతంలో నుంచి ఎన్నో పోరాటాలు చేసాం ఎంతోమంది నిరుపేదలకు ఇల్లు కట్టించాం ఇప్పుడు కూడా బత్తలపల్లి లో ఇంటి స్థలాలు ఇప్పించి ఇల్లు కట్టిచ్చేంత వరకు ఈ పోరాటం ఆగదని ఇక్కడ ఉన్నవారు ఎవరికి భయపడకూడదని ఎవరు వచ్చినా మీకు ఏఐటీయూసీ మరియు సిపిఐ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని వినోద్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌తో పాటు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కలిసేటిపల్లి వినోద్ కుమార్, కాటమయ్య బత్తులపల్లి సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేశులు కుళ్లాయప్ప పిన్నదర్రి నారాయణ ఆదెప్ప లపాల్గొన్నారు.

అమరావతికి నిధుల కేటాయింపుపై ఎమ్మెల్యే సింధూర హర్షం

విశాలాంధ్ర-పుట్టపర్తి : ఏపి రాజధాని అమరావతి కి కేంద్ర ప్రభుత్వం రూ.15వేల కోట్లు కేటాయించడంపై పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏపి ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసం ప్రత్యేక సాయం నిది కింద కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాదికి రూ.15వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం కేటాయిండంతో పాటు అవసరాన్ని బట్టి అదనంగా ఆ నిధులను ఇస్తామని ప్రకటించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మంగళారం ఎమ్మెల్యే ఏపీ రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఏపికి జీవ నాడి అయిన పోలవరం ప్రాజెక్టు ను వేగంగా పూర్తి చేసేందుకు చర్య తీసుకుంటామని కేంద్రం ప్రకటనపై ఆమె అభినందనలు ప్రభుత్వానికి తెలిపారు. విభజన చట్టానికి అనుగుణంగా వైజాగ్ ..చెన్నై మరియు హైదారాబాద్ టూ బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని, ఆర్థిక మంత్రికి, ఈ నిధుల కేటాయింపునకు ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారికి, కేంద్ర మంత్రులకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించండి ..

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుట్టపర్తి జిల్లా కేంద్రంలో అండర్ డ్రైనేజీ సిస్టం లేక రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తోందని ఈ ప్రాంతంలో సత్వరమే 100 డ్రైనేజీ నిర్మాణానికి అవసరమయ్యే నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. మంగళవారం జరిగిన శాసన సభ సమావేశాల్లో నియోజకవర్గ సమస్యలతో పాటు పుట్టపర్తి నగరంలో ప్రవహిస్తున్న మురుగు నీరు కలుషితంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీ భగవాన్ సత్యసాయిబాబా నడయాడిన ప్రాంతమైన పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని , ప్రపంచ దేశాల నుంచి అనేకమంది భక్తులు విచ్చేస్తుంటారని ఇలాంటి ప్రాంతంలో మురుగునీరు నడిరోడ్లపై ఏరులై పారుతోందని ఆమె గుర్తు చేశారు . తక్షణం అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం చొరవచూపి నిధులు కేటాయించాలని ఏపీఅసెంబ్లీ స్పీకర్ ద్వారా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. చిత్రావతి నదిలోకి మురుగునీరు కలుషితం అవుతోందని వీటి నివారణకు ప్రత్యేక నిధులు ఇచ్చి ఆదుకోవాలని ఆమె మంత్రిని కోరారు. మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు పంపితే వాటికి ప్రభుత్వం నుంచి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

సీఎం చంద్రబాబు చెప్పినట్టుగానే.. రాష్ట్రానికి నిధులు తెస్తున్నారు

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పినట్టుగానే రాష్ట్రానికి నిధులు తెస్తున్నారని, కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం జరగడం వెనుక చంద్రబాబు కృషి ఎంతో ఉందని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర బడ్జెట్ పై వారు స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాయలసీమలో వ్యవసాయము పారిశ్రామికంగా అభివృద్ధి చూస్తారు అని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తీసుకొచ్చి.. అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు చంద్రబాబు అన్నారని.. ఇప్పుడు తొలి బడ్జెట్ లోనే ఏపీకి నిధులు కేటాయించడం పట్ల కృతజ్ఞతలను తెలియజేశారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన సాధ్యమైందని అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన బడ్జెట్ పై శ్రీరామ్ స్పందిస్తూ... అమరావతిని నాశనం చేయాలని గత వైకాపా పాలకులు చూశారని.. కానీ ఇప్పుడు స్వయంగా కేంద్ర ఆర్థిక మంత్రే అమరావతి గురించి ప్రస్తావిస్తూ 15వేల కోట్లు నిధులు కేటాయించడం హ ర్షనీయమన్నారు.. ఇక ఏపీకి జీవనాడి అయిన పోలవరంను పూర్తి చేస్తామని.. ఇందుకు అవసరమైన నిధులు కేటాయిస్తామని చెప్పడం కూడా మనకు శుభవార్త లాంటిదన్నారు. కచ్చితంగా ఇక పోలవరం, రాజధాని నిర్మాణ పనులు పరుగులు పెడుతాయన్నారు. పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రత్యేక రాయితీలు ఇస్తామని చెప్పడం వలన రాష్ట్రంలో ఇక పరిశ్రామికాభివృద్ధి వేగంగా ఉంటుందన్నారు. ఏపీలో నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు దశలవారీగా నిధులు కేటాయించ వలన ఇన్ని రోజులు జరిగిన నష్టాన్ని పూడ్చడంతో పాటు సరికొత్త ఆంధ్రప్రదేశ్ ను చూస్తారన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా రాయలసీమ, ప్రకాశం, కోస్తా ఆంధ్రలలో వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం ప్రకటించడంపై శ్రీరామ్ హర్షం వ్యక్తం వ్యక్తం చేస్తూ అభినందనీయమని వారు కొనియాడారు. రాయలసీమకు ప్రతిసారి అన్యాయం జరుగుతుండేదని.. ఇన్ని రోజులుగా మంచి శుభవార్త చెప్పినట్లైందన్నారు. మరీ ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు ఇది ఎంతో అవసరం అని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరికీ కూడా ఖచ్చితమైన న్యాయం జరగడంతో పాటు రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని తెలిపారు.

ఈవీఎం యంత్రాల పరిశీలన

విశాలాంధ్ర-ధర్మవరం : ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ధర్మవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపరచిన ఈవీఎంలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్‌లో అంతర్భాగాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉపయోగించుటకు వీలుకానీ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లను మొత్తం243,42 బ్యాలెట్ యూనిట్స్,53 కంట్రోల్ యూనిట్లు,143 వివి ప్యాట్ నంబర్లును సాఫ్ట్వేర్ పద్ధతి ద్వారా స్కాన్ చేసి ఈవి ఎమ్స్ ప్రోటోకాల్ పాటిస్తూ ప్రత్యేక పోలీసు బందోబస్తు తో ఎన్నికల నిబంధనల మేరకు వాటిని బెంగళూరు నందు గల బెల్ కంపెనీకి మరమ్మత్తుల నిమిత్తం పంపామని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకట శివ సాయి రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిటి మైనావుద్దీన్, స్థానిక ఎమ్మార్వో రమేష్, పుట్టపర్తి ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆధునిక విద్యా వ్యవస్థను సరళీకృతం చేయండి..

విశాలాంధ్ర-ధర్మవరం: ఆధునిక విద్యా వ్యవస్థను సరళీకృతం చేయాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఉపాధ్యాయులకు తగిన రీతిలో శిక్షణ ఇస్తున్నట్లు బుక్కపట్నం డైట్ ప్రిన్సిపల్ రవి సాగర్ పేర్కొన్నారు. మంగళవారం టీచ్ టూల్ అబ్జర్వేషన్ ట్రైనింగ్ లో భాగంగా ఆయన తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ధర్మవరం భవనంలో జరుగుతున్న 9 రోజుల శిక్షణ తరగతులను ఆయన తనిఖీ చేశారు. ధర్మవరం డివిజన్‌కు సంబంధించిన హెడ్మాస్టర్లు, ఉపాధ్యాయులు ఈ ట్రైనింగ్‌కు హాజరర్ అయ్యారు. దాదాపు 110 మంది టీచ్ టూల్ అబ్జర్వర్లుగా ఈ ట్రైనింగ్‌లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ టీచ్ టూల్ ట్రైనింగ్ ప్రపంచంలో 38 దేశాల్లో అమల్లో ఉందని ఈ విధానం పట్ల ఇప్పటివరకు 6 మిలియన్ల బడి పిల్లలు లబ్ధి పొందారని, అందులో భాగంగా వరల్డ్ బ్యాంక్ నిర్వహించబోతున్న సాల్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఎస్సీఈఆర్టీ, సమగ్ర శిక్ష వారి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ అబ్జర్వర్ ట్రైనింగ్‌లో లబ్ధి పొందిన అబ్జర్వర్తో క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ చేయడం జరుగుతుందని, తద్వారా ఆధునిక విద్యా విధానంలో తరగతి గదిలో అబ్జర్వర్లు అందరి క్లాస్ రూమ్ అబ్జర్వేషన్ జరిపి, ఆన్లైన్లో నమోదు చేయుటకు పూర్తిస్థాయి యాక్షన్ ప్లాన్ పరిశీలన షెడ్యూల్ అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మాలిక్-సిఎంఓ, రాజేశ్వరి దేవి- ఎంఈఓ, డిస్టిక్ ఇంచార్జ్, టీచ్ టూల్ అబ్జర్వర్లు, ప్రధాన ఉపాధ్యాయులు అస్లం భాష పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణ బాస్కెట్ బాల్ క్రీడాకారులకు స్పెయిన్ బృందం చేయూత

విశాలాంధ్ర-ధర్మవరం: ఆర్‌డిటి (రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్) సహకారంతో స్పెయిన్ దేశానికి చెందిన "ఈగల బాస్కెట్ బాల్ క్లబ్" కు సంబంధించిన అంతర్జాతీయ బాస్కెట్ బాల్ కోచ్ లు మౌర్, ఒరియోల్, నటాలియా, పోల్ తదితర అంతర్జాతీయ స్థాయి కోచ్ లతో 18వ తేదీ గురువారం ఉదయం స్థానిక ధర్మవరం పట్టణ కాలేజీ మైదానంలోని బాస్కెట్ బాల్ కోర్టులో ప్రత్యేక శిక్షణ శిబిరం ప్రారంభమైన సంగతి విధితమే.. మంగళవారం స్థానిక కాలేజ్ గ్రౌండ్‌లో ధర్మాంభ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ శెట్టిపి జయచంద్రా రెడ్డి, అసోసియేషన్ కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా చేతుల మీదగా బాస్కెట్బాల్ క్రీడాకారులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్ తో పాటు, స్పోర్ట్స్ షూస్, బాస్కెట్బాల్స్ అందజేశారని ధర్మాంబా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్ సెట్టిపి జయచంద్రా రెడ్డి అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం పట్టణంలోని స్థానిక క్రీడాకారులకు అంతర్జాతీయ కోచ్ లతో ఉచితంగా ఉదయం సాయంత్రం రెండు పూటలా శిక్షణా ఇవ్వడమే కాకుండా ఉచితంగా బాస్కెట్ బాల్ క్రీడాకారులకు చేయూత ఇవ్వడం హర్షణీయమని, అభినందనీయమని స్పెయిన్ ప్రతినిధులకు, ఆర్ డి టి సంస్థకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ అవకాశాలను క్రీడాకారులు ఉపయోగించుకొని భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని వారు తెలియజేశారు, గతంలో వీరి శిక్షణ వల్ల ధర్మవరం ప్రాంతానికి చెందిన స్థానిక క్రీడాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయికి కూడా ప్రాతినిథ్యం వహించారు అని తెలిపారు. కార్యక్రమంలో, కోచ్ సంజయ్, ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు జస్వంత్,హరిజిత్ ప్రణవ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణకు సహకరించిన జిల్లా అసోసియేషన్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 24, జూలై 2024

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి మంచి కేటాయింపులు

కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్

విశాలాంధ్ర - అగళి : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఎన్‌డిఏ ప్రభుత్వం హితోదికంగా సహాయ సహకా రాలు అందించనున్నట్లు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ వెల్లడించారని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ తెలిపారు.అన్ని ప్రాంతాల, అన్ని రంగాల అభివృద్ధికి, కేంద్రం నుంచి భారీగా నిధులు రాబట్టిన కూటమి ప్రభుత్వం.తరచూ చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు చేసి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి లభించిన హామీలు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం రాష్ట్ర జీవనాడి పోలవరం పూర్తికి అధిక నిధులు రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ పారిశ్రామికాభి వృద్ధికి హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాల అభివృద్ధి విశాఖ- చెన్నై కారిడార్‌లో కొప్పర్తికిహైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు నీరు, విద్యుత్, రైల్వే, రోడ్ల ప్రాజెక్టులకు ప్రత్యేక నిధులు విభజన చట్టంలో ఉన్న హామీల అమలు పూర్వోదయ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ కి ప్రత్యేక ప్రాజెక్ట్ అమలుకు కేంద్రప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుంద న్నారు.రాయలసీమ ప్రకాశం ఉత్తరాంధ్రకు ప్రత్యేక నిధులు మహిళల ఆస్తుల రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ తగ్గింపు ముద్ర లోన్ పరిమితి 20 లక్షల పెంపు పారిశ్రామిక అభివృద్ధికి ప్రత్యేక సహకారం నీళ్ల నిధులు రహదారుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం 11.11 లక్షల కోటి ఇండ్లకు సోలార్ ప్యానల్ ద్వారా ఉచిత విద్యుత్ గ్రామీణ అభివృద్ధికి 2.66 లక్షలు కేటాయించారన్నారు. బంగారం, వెండి ధరలు సెల్‌ఫోన్లపై 15 శాతం కస్టమ్ డ్యూటీ తగ్గింపు లెదర్ ఉత్పత్తులపై పన్ను శాతం తగ్గింపు మూడు క్యాన్సర్ మందులపై జీఎస్టీ తొలగింపు ఎక్స్‌రే మెషీన్లపై జీఎస్టీ తగ్గింపు25 రకాల కీలక ఖనిజాలపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు సోలార్ ఉత్పత్తులపై కస్టమ్ డ్యూటీ తగ్గింపు వల్ల మధ్య తరగతి సామాన్య ప్రజలకు ఉరట లభిస్తుందన్నారు.

వేతన జీవులను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ను వేతన జీవులను నిరాశపరిచిందని శ్రీ సత్యసాయి జిల్లా యూటీఎఫ్ జనేతలు యచంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుధాకర్ తెలిపారు. కొత్త చెరువులో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాత పనుల విధానంలో ఎలాంటి మార్పు చేయకుండా కొత్త పన్నుల విధానంలో మాత్రమే మార్పులు చేశారని, దీనివలన వేతన జీవులకు ఎలాంటి మేలు జరగదన్నారు. మార్పులు తెస్తామని చెబుతూ పాత పెన్షన్ విధానం పై బడ్జెట్లో ప్రస్తావన లేదన్నారు. ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్ సంబంధించి పాత పద్ధతి కంటే కొత్త విధానంలో పన్ను ఎక్కువ చెల్లించి రావడంతో ఉద్యోగులు పాత విధానానికి మొగ్గు చూపుతున్నారు అన్నారు. పాత పద్ధతిలో పన్ను చెల్లించే వరకు రాయితీ ఇస్తారని ఉద్యోగులు ఆశించారన్నారు. విద్యారంగానికి బడ్జెట్లో కేటాయింపులు ఆరు శాతం కేటాయించాల్సి ఉండగా 3.25% మాత్రమే నిధులు విద్యారంగానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందన్నారు. 10 సంవత్సరాలలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు అని ప్రస్తావన కూడా చేయలేదు అన్నారు. ఇప్పటికైనా మధ్యతరగతి ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ పునరుద్ధించే విధానాన్ని స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు భూతన్న, సహా అధ్యక్షులు సీతామహాలక్ష్మి, కోశాధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ బడ్జెట్.. బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు శేఖర్

విశాలాంధ్ర-గోరంట్ల: కేంద్రం లోని మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్ ప్రజా శ్రేయస్సు ప్రజా సంక్షేమ బడ్జెట్‌గా బీజేపీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ లో రాష్ట్రాభివృద్ధికి , సంక్షేమానికి కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇల్లు లేని వారికీ కేంద్రం కొత్తగా 3కోట్ల ఇళ్లు,ఇళ్లు లేని వారికి కేంద్ర ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మరో 3 కోట్ల ఇళ్లు నిర్మించనున్నట్లు ప్రకటించటం చాలా సంతోషించదగ్గ విషయం అన్నారు. పట్టణాల్లో కోటి ఇళ్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేసిందన్నారు,ఇందుకు గాను బడ్జెట్‌లో అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లను కేటాయించి నట్లు తెలిపిందన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు ప్రత్యేక సాయం అవసరాన్ని బట్టి భవిష్యత్తులో అమరావతికి మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని కేంద్రం ప్రకటించటం హర్షణీయం అన్నారు, ఏపీ విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం పోలవరానికి కావాల్సిన నిధులు కేటాయింపు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం అన్నారు. భారత ఆహార భద్రతకు పోల వరం ఎంతో కీలకమైందన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం ప్రకారం పారి శ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అన్నారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు, కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు,విశాఖ-చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్-బెంగళూరు కారిడార్, రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు ఏపీ విభజన చట్టంలో పేర్కొన్న మేరకు వెనుకబడిన ప్రాంతాలకు నిధులు కేటాయించిందన్నారు. బీజేపీ సత్యసాయి జిల్లా తరపున కేంద్ర ప్రభుత్వానికి ప్రియతమ ప్రధాని మోడీకి అదేవిధంగా రాష్ట్రా భివృద్ధి కొరకు కేంద్ర పెద్దలతో మాట్లాడి అత్యధిక నిధులు తీసుకోరావటం కోసం విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి నారా చంద్ర బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే శాఖా గ్రంథాలయాన్ని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయాన్ని పరిశీలించి అందులోనే పుస్తకాలను రికార్డులను యొక్క వివరాలను గ్రంథాలయ అధి కారిని అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ పాఠకులు ఎంతమంది సభ్యత్వం తీసుకున్నారని, ప్రతిరోజు ఇక్కడికి ఎంతమంది వస్తున్నారని, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలన్నారు. నిరుద్యోగులు పాఠకులు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. గ్రంథాలయాల్లోని సభ్యత్వాన్ని నమోదును పెంచే విధంగా చీరలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాహసిల్దార్ కళావతి, డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి, ఎంఈఓ జయచంద్ర, గ్రంథాలయ అధికారి కే జయరాం, అటెండర్ వెంకటరమణ, వీఆర్వోలు వీఆర్ఏలు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కన్వీనర్‌గా కేశవ

విశాలాంధ్ర-అమడగూరు: మండల కేంద్రంలో సిఐటియు జిల్లా నాయకుల ఆదేశాల మేరకు మంగళవారం సిఐటియు ఆమడగూరు మండల నూతన కన్వీనర్, కమిటీ మెంబర్లను ఎంపిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ నూతన కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులు సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, ఒడిసి మండల కన్వీనర్ కుళ్లాయప్ప అధ్యక్షతన మద్దె కేశవ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి, నూతన కన్వీనర్ లు మాట్లాడుతూ ఏ ఒక్క కార్మికుడికి ఎక్కడ సమస్య వచ్చినా తక్షణం స్పందించి వారి న్యాయమైన సమస్యల కోసం పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై హర్షం..

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ఏపీ రాజ ధాని అమరావతికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు కేటాయించడంపై రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి మంత్రి సత్య కుమార్ యాదవ్‌కు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయు డు హర్షం వ్యక్తం చేశారు. 'ఏపీ ప్రజల కలల రాజధాని నిర్మాణం కోసం స్పెషల్ సపోర్ట్ కింద కేంద్ర బడ్జెట్లో ఈ ఏడాదికి గానూ రూ.15,000 కోట్లు కేటాయించిన ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది' అని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు.

సీఐటీయూ మండల కమిటీ సమావేశం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణం లోని మాధవ రాయ గుడి ఆవరణలో సీఐటీయూ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు పెదబల్లి బాబా ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం సిఐటియు మండల కమిటీ ఎన్నిక కన్వీనర్ కమల్ భాష ,కో కన్వీనర్ గంగాధర్ ను పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోరంట్ల మండలంలో ఉన్నటువంటి కార్మికులను ఐక్యం చేసి వారి సమస్యలు పరిష్కారం దిశగా పోరాటంలో ముందుండి కార్మికులకు అండగా ఉండి ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని కార్మికులకు సీఐటీయూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

కొండాపురంలో ఘనంగా మొహర్రం

ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న హేమ్మనూరు సుదర్శన్ శర్మ

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలోని కొం డాపురం గ్రామంలో మొహర్రం పండుగ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వ హించారు, వైసీపీ నియోజక వర్గం నాయకులు, ఆలిం డియా బ్రాహ్మణ ఫ్రంట్ ఫెడరేషన్ చైర్మన్,కొండాపురం గ్రామ పెద్దలు హెమ్మ నూరు సుదర్శన్ శర్మ కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కీర్తి శేషులు శివరామప్ప స్వామి తనయుడు సుదర్శన్ శర్మను వారి ఇంటి వద్ద నుండి ముజావర్ తప్పేట్లతో ర్యాలీగా వెళ్లారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.నగదును అందజేశారు. అనంతరం అగ్ని గుండం చుట్టూ గ్రామస్తులతో కలసి ఆలావ్ వేశారు,గ్రామస్తులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ అనిత వెంకట రమణ,కృష్ణారెడ్డి,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయం ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు మంగళవారం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ప్రభుత్వ కార్యాలయలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఆయన నగర పంచాయతీ కార్యాలయం ,మరియు లైబ్రరీ, తాహసిల్దార్ కార్యాలయము, ప్రభుత్వ ఆసుపత్రి, లను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆస్పత్రిలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది హాజరు పరిశీలించారు ఉద్యోగులు ఎంతమంది ఉన్నారు ఎంతమంది హాజరయ్యారు. ఏ కాలానికి హాజరవుతున్నారు అనే విషయాన్ని డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు. అలాగే లైబ్రరీ ముందర ప్రభుత్వ స్థలము దురాక్రమణ గురించి వాకబ్ చేశారు, తాహసిల్దార్ కార్యాలయం నందు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉద్యోగుల యొక్క హాజరు పట్టిని పరిశీలించారు. ఆయనతో పాటుగా సబ్ కలెక్టర్ అపూర్వ భారత్, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ, తాహసిల్దార్ ఉదయ శంకర్ రాజు, డిప్యూటీ తాహసిల్దార్, ప్రభావతి, ఆర్ ఐ పురుషోత్తం, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

శిశు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వం, కామన్ సర్వీస్ సెంటర్ వారు కలిసి మరోసారి ప్రవేశపెట్టిన శిశు ఆధార్ సేవలు మంగళవారం నుంచి సమీప అంగన్వాడీ కేంద్రాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప మాట్లాడుతూ 23 వ తేది నుంచి 27వ తేదీ వరకు కొత్తచేరువు మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో ఉచిత ఆధార్ నమోదు సేవలు అందిస్తారు. కావున శిశు ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని ప్రారంభమైన శిశు ఆధార్ సేవా కార్యక్రమాలలో భాగంగా కొత్త చెరువు 2, కొత్త చెరువు 3, మేధర స్ట్రీట్ లో నిర్వహించారు. బుధవారం శిశు ఆధార్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం రోడ్ అంగన్వాడీ కేంద్రంలో సేవలు నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు,తల్లితండ్రులు, పాల్గొన్నారు. వివరాలకు చరిత కామన్ సర్వీస్ సెంటర్ 9533877556 ను సంప్రదించండి.

ఉచిత డిఎస్సీ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-పెనుకొండ: తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి గా బాధ్యతలు తీసుకున్న మొదటి సంతకం లో బాగంగా మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసారు. రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖా మంత్రిగా సవితమ్మ బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఉచిత డిఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు కు మంత్రి తొలి సంతకం చేసారు. ఈ సందర్భంగా పెనుకొండ లో బీసీ సంక్షేమ కార్యాలయం నందు నేటి నుంచి ఈ నెల 31 తేదీ వరకు ఉచిత డిఎస్సీ కోచింగ్ అప్లికేషన్లు తీసుకోవడం జరుగుతుంది అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, డిఎస్సీ ఎగ్జామ్స్ వ్రాయు అభ్యర్థులను టిడిపి నాయకులు కోరారు. ఈ సందర్భంగా డిఎస్సీ కోచింగ్ అప్లికేషన్లు విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాధర్, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, మహిళా అధ్యక్షురాలు రమణమ్మ, త్రివేద,నంజుండ, నరేంద్ర, సుబ్రహ్మణ్యం, చెంద్రాయుడు, సోము, గోపాల్ పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా అందజేయండి ..

విశాలాంధ్ర-కొత్తచెరువు: ప్రభుత్వం కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేస్తున్నందున రెవెన్యూ ఉద్యోగులు తగిన జాగ్రత్తలు పాటించి వాటిని ప్రజలకు అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. కొత్తచెరువులోని ఎస్సీ కాలనీలో ప్రజలతో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు, ఆధార్ రేషన్ కార్డు ఇచ్చారా లేదా అని ప్రజలను ఆయన అడిగి తెలుసుకున్నారు. వేగవంతంగా ఈ కార్యక్రమాన్ని రెవిన్యూ సిబ్బంది కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమం జిల్లా అంతా జరుగుతున్నదని, త్వారిక దిన వీటిని పూర్తి చేయాలని వారు సూచించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో తాహసిల్దార్ కళావతి, డిప్యూటీ తాహసిల్దార్ స్వాతి, వీఆర్వో వేణుగోపాల్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ వింగ్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

విశాలాంధ్ర-పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలోని సెక్యూరిటీ వింగ్ పోలీస్ స్టేషన్ ని జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క వివరాలు, రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రశాంతి నిలయం కు దేశ విదేశాల నుండి భక్తులు వస్తుంటారని ఎటువంటి భద్రత లోపాలు తలెత్తకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉంచాలని ఎస్పీ సిబ్బందికి ఆదేశించారు. ఎస్పీ గారి వెంట ఎస్బి సిఐ, బాలసుబ్రహ్మణ్యం రెడ్డి , సెక్యూరిటీ వింగ్ సిఐ, ప్రవీణ్ కుమార్ ,ఎస్ బి ఎస్ ఐ ప్రదీప్ కుమార్, ఉన్నారు. ఆర్ జె.రత్నాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర ను మంగళవారం ప్రశాంతి నిలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

ఉపాధి పని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ మండలంలోని జంబలబండ కరికెర. పంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఏపీడి లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి కూలీలకు అవసరమైన పనులను కల్పించి కూలీలకు పూర్తి వేతనం అందే విధంగా చొరవ చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బంగారమ్మ, ఏపీవో భార్గవి, ఈసీ లక్ష్మీ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమల గౌడ్, లోకేష్ కాచికుంట వెంకటేష్, పవిత్ర, దాస్, శ్రీనివాసులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండలో గ్రామసభ

విశాలాంధ్ర-గుడిబండ : మండల కేంద్రంలో సర్పంచ్ కరుణాకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీలోని పలు సమస్యలపై చర్చ నిర్వహించారు. అనంతరం పంచాయతీ పరిధిలోని అన్ని కుటుంబాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉండాలని, అలాగే డ్రైనేజ్ వ్యవస్థ ద్వారా గ్రామంలోని మురికి నీళ్లను గ్రామం బయట చేరే విధంగా ఏర్పాటు చేయాలని అలాగే పంచాయతీ కార్యాలయాలకు అంగనవాడి కేంద్రాలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, సచివాలయ సిబ్బంది గోవిందప్ప గిరీష్,దేవి భాయ్, గ్రామస్తులు పారజాన్,మంజునాథ్, యువరాజ్, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని ఎల్ ఆర్ జి పబ్లిక్ స్కూల్ ఆవరణమునందు, రోటరి ఇన్నర్ వీల్ క్లబ్ హిందూపురం వారి ఆధ్వర్యంలో, మంగళవారం 30 చెట్లు నాటించు కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్నర్వీల్ క్లబ్ ప్రెసిడెంట్ విద్య, సెక్రటరి అశ్వతలక్ష్మి, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డా. శ్రీవాణి తోపాటు ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు తులజా బాయి, లక్ష్మి రంగారావు, భువనేశ్వరి, గౌరి, పద్మ, మాధురి, ఇంద్రాణి కార్యక్రమం నందు పాల్గొని విజయవంతం చేశారు. ఎల్ ఆర్ జి. పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ భారతి ఈ కార్యక్రమానికి సహకరించినందుకు ఇన్నర్ వీల్ క్లబ్ వారు ధన్యవాదాలు తెలిపారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: హిందూ ముస్లిం సోదరీ సోదరీమణులకు త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ మొహరం. మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామంలో మొహరం వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. పీర్ల చావడిలో పీర్ల దేవుళ్ళను ప్రతిష్టించి ఏడు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.నేడు అగ్నిగుండ ప్రవేశం ,గ్రామంలో ఊరేగింపు, జల్దీ కార్యక్రమం నిర్వహించారు. ఈ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనకు చోటు లేకుండా పట్టణ సీఐ హరిబాబు పోలీసులు,రాత్రంతా దగ్గరుండి నిర్వహించారు. జల్దీ కార్యక్రమం వీక్షించడానికి గ్రామ మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలుమాజీ కౌన్సిలర్ పూజారి ధనుంజయ, 5వార్డ్ ఇంచార్జ్ మంజునాథ్, గౌని మంజునాథరెడ్డి,పెద్ద మంజునాథ్,తిమ్మరాజుఊటంకి,మనోహర్,గొల్ల మురళి, వడ్డే తిమ్మరాజు, కోడిపల్లి తిమ్మరాజు, గొల్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన సబ్ కలెక్టర్ అపూర్వ భరత్

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ మంగళవారం రోజున సత్యసాయి జిల్లాకు నూతన ఎస్పీగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టిన రత్న ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

కలెక్టర్, ఎస్పీని కలిసిన పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర బ్యూరో-శ్రీ సత్యసాయి: శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, జిల్లా ఎస్పీ వి.రత్నని మంగళవారం ధర్మవరం తెలుగుదేశం పార్టీ టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ కలిశారు. ఇటీవల జిల్లాకు కొత్త కలెక్టర్, ఎస్పీ రావడంతో వారితో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. అనంతరం నియోజకవర్గంలోని సమస్యలు, పరిస్థితుల గురించి కలెక్టర్ టి.ఎస్.చేతన్ తో చర్చించారు. ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను కూడా కలెక్టర్ కు వివరించారు. వీటిపై కలెక్టర్ కూడా సానుకూలంగా స్పందించారు. అలాగే ఎస్పీ వి.రత్న తో ధర్మవరంలో శాంతిభద్రతల గురించి.. అలాగే గత ప్రభుత్వంలో జరిగిన పరిణామాల గురించి చర్చించారు. నియోజకవర్గంలో తప్పు ఎవరు చేసినా.. రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకోవచ్చని. దానికి మేము పూర్తిగా సహకారం అంది స్తామని శ్రీరామ్ అన్నారు.

పట్టు పంట రైతులకు అధిక దిగుబడి

విశాలాంధ్ర-గుడిబండ : గుడిబండ మండలంలోని మద్దనకుంట కేఎన్ పల్లి,గ్రామాలలో పట్టు పరిశ్రమల శాఖ ఏడి రాజు పర్యటించారు. ఈ సందర్భంగా పట్టు పంటపై రైతులకు సమావేశం నిర్వహించి సలహాలు సూచనలు అందించారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టు రైతులు వర్షాకాలంలో దోమల బెడదను తగ్గించుకుని అధికారులు అందించిన సలహాలను సూచనలను పాటించి పట్టు పంటను అధిక దిగుబడిని సాధించాలని తెలిపారు. కార్యక్రమంలో టిఓలు ముద్దప్ప రామాంజనేయులు రియాజ్ తదితర రైతులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు పండిద్దాం-ఆరోగ్యవంతంగా జీవిద్దాం

విశాలాంధ్ర-కదిరి : రైతులందరూ చిరుధాన్యాలు పండించి ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని ఏడీఏ సనవుల్లా, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బత్తలపల్లి చిన్నయ్యగారిపల్లిలో చిరుధాన్యాలైన కొర్ర,సజ్జ, రాగి, జొన్న,సాములు వంటివి వంటి పంటలు పండించడం ద్వారా కలిగే లాభాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రఘునాథ రెడ్డి, శాంతమ్మ కొర్ర సజ్జ పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామంలోని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకోవడం వలన ప్రజల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఎముకల దృఢత్వంతో పాటు ఆరోగ్యవంత మైన జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు.ార్యక్రమంలో వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి, ఎంపీఈఓ సుమతి, విహెచ్ఎ ప్రసాద్ రెడ్డి ఆత్మ సిబ్బంది పాల్గొన్నారు.

25న ప్రజా వేదిక కార్యక్రమం..

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఈనెల 25వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ కార్యక్రమం పై ప్రజా వేదిక సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ తెలిపారు. 1-4- 2023 నుండి 31 3 2024 వరకు జరిగిన వివిధ పనులపై 17 విడత సామాజిక తనిఖీ పంచాయతీల వారీగా నిర్వహించడం జరుగుతుందన్నారు.